www.pratibha.eenadu.net

# BOARD OF INTERMEDIATE EDUCATION (AP)

## HALF YEARLY EXAMINATIONS - 2021

## SENIOR INTER PHYSICS

### MODEL PAPER (Telugu Version)

**Time: 3 Hours** **Max.Marks: 60**

### సెక్షన్ - A

సూచనలు: **i) అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు.** **$10 \times 2 = 20$**

**ii) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**iii) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.**

**1.** కుంభాకార కటక సామర్థ్యాన్ని నిర్వచించి దాని ప్రమాణం తెలపండి.

**2.** కంటి హ్రస్వదృష్టి అంటే ఏమిటి? దీన్ని ఎలా సవరిస్తారు?

**3.** $4^\circ$ పట్టక కోణం గల ఒక పలుచని పట్టకంలో ఏర్పడిన విచలన కోణం $2.48^\circ$ అయితే పట్టక పదార్థ వక్రీభవన గుణకం ఎంత?

**4.** ఒక వృత్తాకార తీగచుట్ట వ్యాసార్ధం r, దానిలోని చుట్లసంఖ్య N, దాని ద్వారా వెళ్లే ప్రవాహం i అయితే దాని అయస్కాంత భ్రామకం ఎంత?

**5.** స్వేచ్ఛాంతరాళపు పెర్మిటివిటీ $\varepsilon_0$, స్వేచ్ఛాంతరాళపు ప్రవేశ్యశీలత $\mu_0$, శూన్యంలో కాంతి వడుల మధ్య సంబంధం ఏమిటి?

**6.** కదిలే తీగచుట్ట గాల్వనా మీటర్‌ను అమ్మీటర్‌గా ఎలా మారుస్తారు?

**7.** ఆయిర్‌స్టెడ్ ప్రయోగం ప్రాముఖ్యత ఏమిటి?

**8.** భూమి ధ్రువాల వద్ద ఉండే అయస్కాంత సూచికి ఏమవుతుంది?

**9.** అయస్కాంత దిక్పాతాన్ని నిర్వచించండి.

**10.** అయస్కాంత రేఖలు అవిచ్ఛిన్న సంవృత లూప్‌లను ఏర్పరుస్తాయి. ఎందుకు?

### సెక్షన్ - B

సూచనలు: **i) స్వల్ప సమాధాన ప్రశ్నలు.** **$6 \times 4 = 24$**

**ii) ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**iii) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.**

**11.** సందిగ్ధ కోణాన్ని నిర్వచించండి. సంపూర్ణాంతర పరావర్తనాన్ని పటం సహాయంతో వివరించండి.

**12.** ఎండమావులు ఎలా ఏర్పడతాయో వివరించండి.

**13.** కాంతి విషయంలో డాప్లర్ ప్రభావాన్ని వివరించండి. అరుణ విస్థాపనం, నీలి విస్థాపనాల మధ్య తేడా ఏమిటి?

**14.** విద్యుత్ ద్విధ్రువ అక్షీయరేఖపై విద్యుత్ క్షేత్ర తీవ్రతకు సమీకరణాన్ని ఉత్పాదించండి.

**15.** ఏదైనా బిందువు వద్ద గల విద్యుత్ క్షేత్ర తీవ్రతను నిర్వచించండి. ఒక బిందు ఆవేశం వల్ల కలిగే విద్యుత్ క్షేత్ర తీవ్రతకు సమీకరణాన్ని ఉత్పాదించండి.

**16.** ఒక సమాంతర పలకల కెపాసిటర్ యొక్క కెపాసిటీకి సమీకరణాన్ని రాబట్టండి.

**17.** విద్యుత్ ప్రవహిస్తున్న పొడవైన వాహకం వల్ల కలిగే అయస్కాంత ప్రేరణను కనుక్కోండి.

**18.** పరిభ్రమించే ఎలక్ట్రాన్ అయస్కాంత ద్విధ్రువ భ్రామకానికి సమాసాన్ని రాబట్టండి.

www.pratibha.eenadu.net

## సెక్షన్ - C

సూచనలు: **i)** దీర్ఘ సమాధాన ప్రశ్నలు. **2 × 8 = 16**

**ii)** ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**iii)** ప్రతి ప్రశ్నకు ఎనిమిది మార్కులు.

**19.** ఎ) మూసిన గొట్టంలో స్థిర తరంగాలు ఎలా ఏర్పడతాయో వివరించండి. దానిలో ఏర్పడే వివిధ కంపనరీతులను వివరించి, వాటి పౌనఃపున్యాల మధ్య సంబంధాలను రాబట్టండి.

బి) ఒక మూసిన గొట్టం పొడవు 70 సెం.మీ. గాలిలో ధ్వని వేగం 331 మీ./సెకన్ అయితే ఆ గొట్టంలోని గాలి స్తంభం ప్రాథమిక పౌనఃపున్యం ఎంత?

**20.** విస్పందనాలు అంటే ఏమిటి? విస్పందన పౌనఃపున్యానికి సమీకరణాన్ని ఉత్పాదించండి. విస్పందనాల ఉపయోగాలను తెలపండి.

**21.** పొటెన్షియో మీటర్ పనిచేసే విధానాన్ని తెలపండి. పొటెన్షియో మీటర్‌ను ఉపయోగించి రెండు ఘటాల విద్యుచ్ఛాలక బలాలను ఎలా పోల్చవచ్చో వలయం సహాయంతో వివరించండి.

రచయిత: కెఎస్ఎస్.రాజశేఖర్

గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, గొల్లప్రోలు, తూర్పుగోదావరి.